## బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో నేటి నుంచి వాలీబాల్ టోర్నమెంట్

దుండిగల్,ఆగస్టు 26 : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి, బాలానగర్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రెండు రోజుల పాటు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు బాచుపల్లి సీఐ జే.ఉపేందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. బాలానగర్ జోనల్ లెవల్‌లో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో మొత్తం 8 పీఎస్‌ల నుంచి క్రీడాకారులు,40 జట్లు పాల్గొననున్న పేర్కొన్నారు. పోటీలను బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించే ఈ పోటీలను బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రారంభ వేడుకల్లో జాతీయ, రాష్ట్ర స్థాయి మహిళా క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

## స్విమ్మింగ్ క్రీడాకారుడికి అభినందనలు



సిద్ధార్థ్ కలియాను అభినందిస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, తదితరులు

దుండిగల్,ఆగస్టు 26 : దుండిగల్ మున్సిపాలిటీ ధర్మారెడ్డికాలనీకి చెందిన సిద్ధార్థ్ కలియా అనే బాలుడు సెప్టెంబర్ 6,7,8 తేదీల్లో పుకట్ వేధికగా జరిగే జూనియర్ ఆసియా ఛాంపియన్‌షిప్ ఈత పోటీలకు అదే విధంగా థాయిలాండ్ వేదికగా 9,10 తేదీల్లో జరుగనున్న స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. సోమవారం సిద్ధార్థ్ నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధనరాజ్‌యాదవ్ సిద్ధార్థ్ కలియాను అభినందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దినేశ్ రాజోరియా, విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో.. పేదలను భయపెట్టడం తగదు

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 26 : రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదలను భయభ్రాంతులకు గురిచేయడం తగదని, కక్ష సాధింపుతో కాకుండా.. రాజకీయాలకు అతీతంగా చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకుంటే సమర్థిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం నగరంలోని చెరువుల పరిరక్షణకు చర్యలు చేపట్టడం మంచి ఆలోచన అన్నారు. గొలుసుకట్టు చెరువులు, నాలాలపై ఆక్రమణలను తొలగించి అభివృద్ధి చేయాలన్నారు. చెరువుల్లో భూ పట్టాదారులకు గాంధీ కాలనీ వెలిసిందని, అక్కడ నివసిస్తున్న పేదలకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాలన్నారు. కొందరు చెరువుల్లో ప్లాట్లు కొని ఇండ్లు కట్టుకున్నారని, వారి ఇండ్ల ను కూల్చివేస్తే.. పరిస్థితి ఏమిటని ప్రశ్నిం చారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, ఇరిగేషన్, రెవె న్యూ అధికారులపై చర్యలు తీసుకుంటారా..? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. చెరువులను బాగు చేయాలనుకుంటే.. నోడల్ ఆఫీసర్లను నియమించి... స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి. ప్రజలకు ఆన్యాయం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

బోయిన్‌పల్లి చెరువు పరిసరాల్లో 40 ఏండ్ల క్రితం ఏర్పడిన కాలనీలో నిరుపేద దళితులకు, దేవాలయానికి, శ్మశానవాటికకు నోటి



బీఆర్ఎస్ కార్యకర్త శంకర్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ఆన్యాయం చేయొద్దని, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను పక్కాగా గుర్తించాలని, పట్టాదారులకు టీడీఆర్ ఇచ్చి... ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. కూకట్‌పల్లిలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మైసమ్మచెరువులో రాజీవ్ సులు ఇచ్చారని ఈ చర్య సరికాదన్నారు. ఇక్కడి చెరువులో నిర్మించిన జీహెచ్‌ఎంసీ బిల్డింగ్ సంగతేందని అడిగారు. చెరువుల అభివృద్ధి పేరుతో పేదలకు ఆన్యాయం చేయకుండా వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



కార్తిక్‌కు రూ. 2 లక్షల ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### చట్ట సవరణ పేరుతో.. వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేయొద్దు..

చట్ట సవరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డును నిర్వీర్యం చేయొద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ పేరుతో వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్ణయాధికారాన్ని కలెక్టర్‌లకు కట్టబెట్టడం సరికాదన్నారు. మతపరమైన ఆస్తుల పరిరక్షణలో రాజకీయాలకు చోటు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం అవివేకమేనన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అన్యాయం చేసేందుకు పార్లమెంట్ సాక్షిగా చర్యలకు పూనుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలం నుంచి అమలులో ఉన్న వక్ఫ్‌బోర్డు చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలన్నారు. ముస్లింలకు తన మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనార్టీటి అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్ ఉన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ఆనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో మూసాపేట డివిజన్‌కు చెందిన కార్తిక్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2 లక్షల ఎల్‌ఓసీ మంజూరైంది. ఎమ్మెల్యే కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకో వాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

బాలానగర్ : డివిజన్‌లోని ఫిరోజ్‌గూడకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ కార్యకర్త శంకర్‌గౌడ్ అనారోగ్యంతో సురారంలోని మల్లారెడ్డి నారాయణ దావాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు సోమవారం ఆయన్ను పరామర్శించారు. బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి దావాఖానలో చికిత్స పొందుతున్న శంకర్‌గౌడ్‌ను వారు పరామర్శించారు. అండగా ఉంటామని.. అధైర్య పడొద్దని పేర్కొన్నారు.

# గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఏసీపీ

మూసాపేట, ఆగస్టు 26: వినాయక నవరాత్రోత్సవాలను నిర్వాహకులు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు సూచించారు. సెప్టెంబర్ 7 నుంచి జరిగే నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సోమవారం ఏసీపీ శ్రీనివాసరావు స్థానిక ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. పోలీసులు సూచనల మేరకు జాగ్రత్తలు పాటించి గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద 24 గంటలపాటు పోలీస్ బందోబస్తు, కీలక ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిర్వాహకులతో



మూసాపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాసరావు



దుండిగల్ : సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఉపేందర్‌రావు

పాటు ప్రజలూ సహకరించాలని పేర్కొన్నారు. నిర్వాహకులు విగ్రహ ఏర్పాటు సమాచారాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తెలపాలన్నారు. రోడ్డుకు అడ్డుగా మండపాలు ఏర్పాటు చేయరాదని, విద్యుత్‌శాఖ నుంచి అనుమతి తీసుకుని కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి ఉండదని తెలిపారు. సమావేశంలో సీఐ కె.ముత్తు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ నిబంధనలు పాటించాలి : సీఐ ఉపేందర్‌రావు

దుండిగల్ : వినాయకచవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని బాచుపల్లి సీఐ ఉపేందర్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం పీఎస్ ప్రాంగణంలో గణేశ్ మండప నిర్వాహకులతో సీఐ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వేడుకలను నిబంధనల ప్రకారం శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ కార్యకలాపాలు జరిగినా నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో డీఐతో పాటు పలువురు ఎస్ఐలు,150 మంది గణేశ్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి సంఘాలు తోడ్పడాలి



చక్రధరి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, ఆగస్టు 26 : ప్రజలను భాగస్వాములను చేస్తూ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు ముందుకు సాగాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఆల్విన్ కాలనీ డివిజన్ చక్రధరినగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ప్రతినిధులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో పచ్చదనం పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ సహా సామాజికాంశాల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు తన తోడ్పాటునందిస్తానని ఆయన పేర్కొన్నారు. త్వరలో సంఘం ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించి ప్రజా చైతన్యానికి కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ట్రెజరర్ శ్రీనివాస్, కమిటీ ప్రతినిధులు రామేశ్వర్‌రావు, రమేశ్, శ్రీధర్‌రెడ్డి, శివయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవు దినం..చకాచకా అక్రమ నిర్మాణం..!

కుత్బుల్లాపూర్,ఆగస్టు 26: మూడు రోజులు వరుసగా సెలవులు రావడంతో అధికారుల కండ్లు కప్పి.. కొందరు అక్రమ నిర్మాణాలను చకాచకా కొనసాగించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ డీమార్ట్ లైన్‌లో ఓ వ్యక్తి యథేచ్ఛగా అక్రమంగా షెడ్డు నిర్మాణ పనులు కొనసాగించడం పట్ల స్థానికులు సోషల్‌మీడియా ద్వారా జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కుత్బుల్లాపూర్ ఉపకమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు నిరంతరం దృష్టి సారించాలన్నారు.



పేట్ బషీరాబాద్ డిమార్ట్ లైన్‌లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డు

## నిజాంపేట్‌లో మదర్‌థెరిసా జయంతి



దుండిగల్, ఆగస్టు 26 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్‌గృహకల్పలో మదర్‌థెరిసా 114వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) ముఖ్య అతిథులుగా పాల్గొని మదర్‌థెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనుల పాలిట మదర్‌థెరిసా దేవతగా నిలిచారని,నిస్సహాయులకు నిరంతరం సహాయం అందించి విశ్వమాతగా నిలిచారని కొనియాడారు. అనంతరం మదర్‌థెరిసా చారిటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మదర్‌థెరిస్సా సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక రాజీవ్ గృహకల్ప వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మేయర్ కృష్ణస్వామి జయంతి



కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముదిరాజ్ బంధువులు

బాలానగర్, ఆగస్టు 26 : హైదరాబాద్ నగర మాజీ మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 131వ జయంతి వేడుకలు సోమవారం బాలానగర్‌లో ఘనంగా జరిగాయి. స్థానిక శోభన సెంటర్‌లో కూకట్‌పల్లి ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహాన్ని ముదిరాజ్ బంధువులు ఆవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నగరాభివృద్ధికి కృష్ణస్వామి చేసిన సేవలను కొనియాడారు. వివిధ డివిజన్‌ల నుంచి ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

## కాలనీల్లో వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్

దుండిగల్,ఆగస్టు 26 : డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తున్నానని సూరారం డివిజన్(129) కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పేర్కొన్నారు. న్యూ శివాలయనగర్‌లో నూతనంగా నిర్మించనున్న మహిళా భవన్ నిర్మాణ పనులకు సోమవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం సూరారంలోని శ్రీకృష్ణానగర్‌లో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యూశివాలయనగర్ బస్తీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, షెహనాజ్ బేగం, కవిత, శ్రీకృష్ణానగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివగుప్తా, సత్యనారాయణ గుప్తా, బషీరుద్దీన్, నాగేశ్ పాల్గొన్నారు.



న్యూశివాలయనగర్‌లో మహిళా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ సబీహాబేగం, చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యులు

అల్లాపూర్, ఆగస్టు 26 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం ప్రజలకు సూచించారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఆర్‌కే సొసైటీ ఇండోర్‌స్టేడియం షటిల్ కోర్టు పార్కు లో ఆశ్రయ్ ఆకృతి ఎన్జీవో సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత ఈఎన్‌టీ(చెవు, ముక్కు, గొంతు) వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అల్లాపూర్ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంపట్ల ఆశ్రయ్ ఆకృతి ఎన్జీవో సంస్థను అభినందించారు. వైద్యులు పలువురికి పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా మందులు,డ్రాప్స్ పంపిణీ చేశారు. డాక్టర్లు శివరాములు, నరేశ్, సాహితి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్ గోపరాజు, శరత్, నరేందర్ పాల్గొన్నారు.

### ఉచిత వైద్యం.. అభినందనీయం

జగద్గిరిగుట్ట : పేదలకు ఉచితవైద్యం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్‌లో సోమవారం మల్లారెడ్డి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్ జగన్ శిబిరాన్ని ప్రారంభించగా వైద్యులు పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మదర్‌థెరిసా పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. హెల్పింగ్‌హార్ట్స్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవం



మూసాపేట, ఆగస్టు 26: విశ్వ హిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మూసాపేటలో విశ్వకర్మ జిల్లా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూసాపేట హనుమాన్ మందిర్ నుంచి కూకట్‌పల్లి శివాలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్‌బాబు, గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్, వీహెచ్‌పీ నేషనల్ కన్వీనర్ రావినూతల శశిధర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ హాజరవ్వగా బీజేపీ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్, బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

దుండిగల్, ఆగస్టు 26 : దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డీ పోచంపల్లి పరిధిలోని గండి మైసమ్మ చౌరస్తా-మేడ్చల్ దారిలో పెద్ద మసీదు ముందు వృద్ధుడి మృతదేహం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకొని మృతదేహన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. అయితే మృతుడికి సంబంధించి ఎటువంటి వివరాల లభించలేదు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రీవ్యాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 26: ఓయూ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాల రీవ్యాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చెల్లించి, సెప్టెంబర్ 3లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 4 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# కన్నులపండువగా కృష్ణాష్టమి వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, ప్రజలు



మియాపూర్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

బాలానగర్, ఆగస్టు 26 : శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం కన్నులపండువగా జరిగాయి. బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలకు కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పాల్గొని శ్రీకృష్ణుడి విగ్రహానికి పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

### ఫతేనగర్‌లో....

ఫతేనగర్ డివిజన్ ఆల్విన్ సొసైటీలో త్రైత సిద్ధాంతం, హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం స్వామివారిని ఫతేనగర్ పురవీధులలో ఊరేగించారు. నిర్వాహకులు శివరాం, తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్ : శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వైభవంగా జరిగాయి. వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్ననగర్‌లోని శ్రీకృష్ణ దేవాయలంలో, హెచ్‌ఎంటీ స్వర్ణపురి కమ్యూనిటీ హాల్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ, అభిషేకాలలో ఆయన పాల్గొని కృష్ణుడిని సేవించారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భూమిపై అవతరించిన మహా పురుషుడు శ్రీ కృష్ణుడని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఇస్కాన్ ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమన్నారు. ఇస్కాన్ ప్రతినిధులు, వివిధ డివిజన్‌ల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### శిల్పారామంలో...

కొండాపూర్ : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన కళాకారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. సంధ్య కార్తిక్ శిష్య బృందం ముద్దు లాడేయ్, ముద్దుగారేయ్ యశోధ, కృష్ణ కలయసఖి, దశావతార శబ్దం, మరకత మణిమయ, బృందావన నిలయేహ్, సంచార ధర ధర, కొలువైతివారంగా సాయి, భామాకలాపం అంశాలను కూచిపూడి నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈజిప్టుకు చెందిన 14 మంది విదేశీయలు విచ్చేశారు. ఎంసీహెచ్‌ఆర్డీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకలకు స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్ హాజరై కళాకారులను అభినందించారు.

అదేవిధంగా కొండాపూర్‌లోని సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో శ్రీకృష్ణుడి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలతో అలరించగా, ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. పాఠశాల చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో..

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సోమవారం శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. నిజాంపేట్ శ్రీనివాస్‌నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద జరిగిన వేడుకల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో సాంబశివారెడ్డి,సురేందర్‌కుమార్ యాదవ్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా పద్మశ్రీ డాక్టర్ పద్మాజారెడ్డి బృందం నిజాంపేట్ చౌరస్తా నుంచి వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు ప్రణవ్‌కూచిపూడీ డ్యాన్స్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో కలిసి పుర వీధుల్లో నృత్యాలు ప్రదర్శిస్తూ వేడుకలు జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో నృత్య కళాకారులు, గురువులు, విద్యార్థుల తల్లిదండ్రులు భజనలు, కీర్తనలను ఆలపిస్తూ కోలాటం ఆడటం అందరినీ ఆకట్టుకుంది.



బాలానగర్ : స్వామివారి పల్లకిసేవలో పాల్గొన్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్



దుండిగల్ : నిజాంపేట్ పురవీధుల్లో కోలాటమాడుతున్న విద్యార్థులు



మియాపూర్ : శ్రీకృష్ణ ఆలయంలో స్వామివారి ప్రత్యేక అలంకరణ




గోపిక వేషధారణలో చిన్నారి



కొండాపూర్ : నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు



కొండాపూర్ సంస్కృతి స్కూల్లో



బాలానగర్ : కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి


## చెట్ల కొమ్మల తొలగించి అక్కడే వదిలేశారు..

- రాకపోకలకు ఇక్కట్లు



ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో రోడ్డు పక్కనే పడవేసిన చెట్ల కొమ్మలు

బాలానగర్, ఆగస్టు 26 : విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కాలనీవాసులకు శాపంగా మారింది. విద్యుత్ మరమ్మతుల పేరుతో చెట్ల కొమ్మలను నరికివేస్తున్న విద్యుత్ సిబ్బంది కొమ్మలను తరలించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. ఫలితంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని పలు కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని స్వర్ణదామనగర్, సమతా నగర్, హెచ్ఏఎల్ కాలనీ తదితర కాలనీల్లో నరికిన చెట్ల కొమ్మలను తరలించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. తక్షణమే నరికి వేసిన చెట్ల కొమ్మలను తొలగించాలని పలువురు కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.



CAUTION NOTICE

The general public is hereby cautioned that my client Manne Muthyalu, S/o. Late Manne Rajaiah having filed the **SUIT FOR PARTITION** under O.S.No. 722 of 2022 before the Hon'ble II Addl. District Judge, Medchal-Malkajgiri District, at Medchal in respect of **1)** The Residential house bearing House No. 1-83 (Old No. 2-16), admeasuring 400 Square Yards, Situated at Suraram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana State, **2)** The agricultural lands in bearing Sy.No. 650/అ, admeasuring Ext. Ac. 5-10 guntas, Situated at Dundigal Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District, Telangana State and **3)** The agricultural land in Sy.No. 187, admeasuring Ext. Ac. 1-09 guntas, Situated at Suraram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana State and the same is still pending.

Hence general public are cautioned not to deal with **1)** The Residential house bearing House No. 1-83 (Old No.2-16), admeasuring 400 Square Yards, Situated at Suraram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana State, **2)** The agricultural lands in bearing Sy.No. 650/అ, admeasuring Ext. Ac. 5-10 guntas, Situated at Dundigal Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District, Telangana State and **3)** The agricultural land in Sy.No. 187, admeasuring Ext. Ac. 1-09 guntas, Situated at Suraram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana State and in case if any person or persons/ institutions deal with the said properties (which are being offered for sale), they shall be doing so at their risk and peril and the buyers of the said properties will not acquire any valid title to the said properties.

**(M.BAL REDDY),** Advocate
(TS1828/2007)
H.No. 2-28, Domadugu Village, Gummadidala Mandal, Sangareddy District, TS-502 313,
**Ph.No. 8790500833.**